

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 13-07-2026

పేజీలు :08


## రూ.339.59 కోట్లతో భువనగిరి-చిట్యాల నాలుగు లేన్ల రహదారి

### శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 12 విజన్ ఆంధ్ర**

రామన్నపేటలో ఆదివారం స్టేజ్--1, ప్యాకేజ్--2/7లో భాగంగా రూ.339.59 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 109.3 కిలోమీటర్ల పొడవైన రహదారుల అభి వృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు భువనగిరి నుండి చిట్యాల వరకు రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించే నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,భువనగిరి--చిట్యాల నాలుగు లేన్ల రహదారి కోసం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, రహదారి పూర్తయితే జిల్లాలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గి, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.దశాబ్దాలుగా ఈ రహదారి విస్తరణ కోసం ప్రజలు ఎదురుచూస్తుండగా, ప్రజా ప్రభుత్వం ఆ కోరికను నెరవేరుస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, రహదారి భద్రత మెరుగుపడి, రవాణా సౌకర్యాలు విస్తరించి, ప్రాంతీయ వాణిజ్యం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు లభించనుంది. అలాగే వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## తెలంగాణ ఆర్అండ్‌బి శాఖను దేశంలోనే నంబర్‌వన్ తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నార్కెట్ పల్లి,జులై12,(విజన్ ఆంధ్ర)**

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖను అన్ని రంగాల్లో నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన నల్గొండ జిల్లా,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 76 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నార్కట్ పల్లి-మునుగోడు సేతుబంధు (సీఆర్ఐ) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ,మెరుగైన రహదారులు, వంతెనలు,మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు,సాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో భారీ పెట్టుడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే ధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్గొండ అని అన్నారు.నార్కట్‌పల్లి-మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి నార్కట్‌పల్లి ప్రాంతాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిద్దుతామని చెప్పారు.2028లో ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్పల్లి మండల ప్రజలకు తాగునీరు, సాగు నీరు అందిస్తామని చెప్పారు.నార్కెట్ పల్లి మండలంలో 600 కోట్లతో హ్యాం రోడ్లు,4వేల కోట్లతో రాష్ట్రంలోని అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,సేతు బందు సిఆర్ఐ ఎఫ్ చీఫ్ వసంత నాయక్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి,నల్గొండ ఆర్డీవో అశోక్రెడ్డి,స్థానిక సర్పంచ్ భరత్‌గౌడ్,ఉపసర్పంచ్ శిరీష,ఆర్ఐ భవాని, ఎంపి ఓ సుధాకర్, సెక్రటరీ రవి, నాయకులు బత్తుల ఉషయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్యామసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

## హ్యామ్ రోడ్లతో ఆలేరు రూపురేఖలు మారనున్నాయి: మంత్రి కోమటిరెడ్డి

### మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా రూ.358 కోట్ల రోడ్ల పనులకు శంకుస్థాపన

### వెయ్యి కార్లతో భారీ ర్యాలీ..

### వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

### ఆలేరు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న నాయకులు



**యాదగిరిగుట్ట, జూలై 12 (విజన్ఆంధ్ర)**

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి ఆదివారం హ్యామ్ పథకం కింద రూ.358 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణ పనుల కు రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీ, ప్రజాసభకు వేలాది మంది హాజరై విజయవంతం చేశారు.కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. శంకుస్థాపనకు ముందు రాయ గిరి నుంచి వంగపల్లి వరకు వెయ్యి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ జెండాలు,నినాదాలతో ర్యాలీ మార్గం మారుమోగింది. రహదారుల వెంట నిలిచిన ప్రజలు నాయకులకు ఘన స్వాగతం పలికారు. వంగపల్లికి చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో పాటు ఇతర ప్రజాప్రతినిధులకు స్థానిక నాయకులు భారీ గజమాలతో సన్మానం చేశారు. డప్పు, మంగళ వాయిద్యాలు, పూల వర్షం మధ్య నాయకులను సభా వేదిక వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రహదారుల విస్తరణ,మౌలిక వసతుల కల్పనపై నాయ కులు మాట్లాడారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే ఆలేరు నియోజక వర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయని, రైతులు, విద్యార్థులు, వ్యాపార వర్గాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు త్వరలో చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్ లు, పిఎసిఎస్ చైర్మన్ లు,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ జెడ్పీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అధికారులు, మహిళలు, యువకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల దశాబ్దాల కల సాకారమైనరోజు

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి జూన్ 12ం(విజన్ ఆంధ్ర):**

భువనగిరి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల సాకారమవుతున్న నేపథ్యంలో రూ.274.79 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న మూడు ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు రామన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా అమలవుతున్నాయని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రహదారులు, సాగునీరు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ,(మిగతావార్త 2వ పేజీలో )

## అకాల మరణం చెందిన క్లాస్‌మేట్ కుటుంబానికి రూ.50,010 ఆర్థిక సాయం

గుండాల జూలై 12 (విజన్ ఆంధ్ర):



జెడ్పీహెచ్ఎస్ సీతారాంపురం 1994–95 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన మాజీ విద్యార్థులు తమ క్లాస్‌మేట్, మరిపడిగ గ్రామానికి చెందిన ఇంద్రాల నరయ్య అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా నరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.తమ స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో 1994–95 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితు లందరూ కలిసి రూ.50,010 (యాభై వేల పది రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దాదాపు మూడు దశాబ్దాల క్రితం కలిసి చదువు కున్న స్నేహితులు ఇప్పటికీ తమ అనుబంధాన్ని కొనసాగిస్తూ కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొ న్నారు.స్నేహం అనేది కాలంతో ముగిసిపోదని, అవసర సమయంలో ఒకరి కొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని ఈ సందర్భం గా బ్యాచ్ సభ్యులు తెలిపారు. నరయ్య కుటుంబ సభ్యులు ఈ ఆర్థిక సహా యానికి, తమకుఅండగా నిలిచిన స్నేహితులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కన్వీనర్‌గా బొమ్మకంటి జంపయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 12 విజన్ ఆంధ్ర



రాజపేట మండలం సోమారం గ్రామానికి చెందిన.బొమ్మకంటి జంపయ్య గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేవా సమితి జిల్లా కన్వీనర్‌గా నియామక పత్రాన్ని అందజేసిన.జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్,ఈ సందర్భంగా జంపెయ్య గౌడ్ ను పలువురు నాయ కులు,సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు. సర్దార్ సర్వాయి పాపన్న,ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తానని జంపయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఘనగాని మల్లేశం గౌడ్ జై గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎల్.బత్తిని రాజ్ గౌడ్,బత్తిని రాజు గౌడ్,రాష్ట్ర కార్యదర్శి ఎరుకల యతీశ్వర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ యాదాద్రి భువనగిరి జిల్లా సుధాగాని రామచంద్రయ్య గౌడ్,జై గౌడ్ మండల అధ్యక్షుడు సురవి రవి గౌడ్,నారపల్లి కార్పొరేటర్ పంబాల యాదయ్య గౌడ్,పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం లొ పాల్గొన్న గ్రామ సర్పంచ్

బీబీనగర్, జులై 12 (విజన్ ఆంధ్ర)



మక్త అనంతారం గ్రామంలో భూత్కూరి వెంకటేష్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం జరుపుకున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆశీస్సులతో భోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి గారి ఆశీస్సులతో ఈరోజు గృహప్రవేశం జరిగినది దీనికి హాజరైన వారు గ్రామ సర్పంచ్ ధర్మబోయిన కిలెందర్ ఉప సర్పంచ్ గ్యార మనీషా వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్ గారు గుడి చైర్మన్ బింగి ఆయిలయ్య యాదవ్ వార్డ్ మెంబర్స్ ధర్నా బోయిన కిరణ్ బూత్కూరి కలమ్మ సత్తయ్య ధర్మబోయిన శ్రీధర్ బింగి శ్రావణ్ కుమార్ పుట్ట ప్రసాద్ వెనికిరాల గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలభాస్కర్ చెరుకు రాజు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, జులై 12 (విజన్ ఆంధ్ర)



బీబీనగర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరబోయిన బస్వరాజ్ యాదవ్ తమ యొక్క సర్ పత్రాలును అంగన్వాడి టీచర్ కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు అవగాహన కల్పి స్తూ అర్హులైన ఓటర్లను కాపాడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమో దు చేసుకోవాలని, అలాగే ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు ఉంటే సవరణ చేసుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో11వ వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, నెల్లుట్ల శ్రీకాంత్ ,నెల్లుట్ల మహేష్ నెల్లుట్ల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గోరేటి రాములను పరామర్శించిన పల్లా వెంకట్ రెడ్డి

భువనగిరి జూన్ 12(విజన్ ఆంధ్ర):



ఏ ఐ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అనారోగ్యంతో బాధపడుతున్నరని విషయం తెలిసిన వెంటనే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించిన సి పి ఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి , రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ గారు, ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం , సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి , సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ గారు, ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గాదెగాని మాణిక్యం, ఏ ఐ టి యు సి జిల్లా సహాయ కార్యదర్శులు గోపగాని రాజు, కూరెళ్ల మచ్చగిరి తదితరులు పరామర్శించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..

మునగాల, జూలై12 (విజన్ ఆంధ్ర)



మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఘనంగా జరిగింది. 1999– 2000 వ బ్యాచ్‌కు చెందిన మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను ఒక్కసారి తిరిగి స్మరించుకున్నారు. అప్పటి గురువులు, స్నేహితులు, తరగతి గదులు, ఆట స్థలాలు అన్నీ గుర్తుచేసుకుంటూ పాత రోజులను మళ్లీ జీవించినట్లయ్యింది. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, జీవితంలో ఎంత దూరం వెళ్లినా పాఠశాల అనుబంధం ఎప్పటికీ మరిచిపోలేనిదని పేర్కొన్నారు. తమను తీర్చిదిద్దిన గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ గురువులను సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆనాటి ఉపాధ్యాయులు నిరంజన్ రెడ్డి, దయనంద్, రామ్మోహన్ రావు, శంకరయ్య, రత్నాచారి, రంగారావు, అనంత రాములు, శ్రీనివాస్ రావు, విద్యార్థులు మాధవరావు, లక్ష్మి నారాయణ, దస్తగిరి, గణేష్, నర్సింహ రావు, ఉపేందర్, ఎంఆర్ సి, నాగలక్ష్మి, మహేశ్వరి, పాల్గొన్నారు.

## స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి, జూన్ 12(విజన్ ఆంధ్ర):



కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలోఅర్చకస్వాములు సుప్ర భాత సేవను విశేషంగా నిర్వహిం చడం జరిగింది.సుప్రభాతసేవ అనం తరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ము ప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోప్యప్ట దర్శనాన్ని చేయిం చడం జరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వా మివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణ లతో సువర్ణ బిందె తీర్థమును బం గారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘ నంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థా నం లో రోహిణి నక్షత్రాన్ని పురస్కరిం చుకొని శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి ఉదయం పాలు పెరుగు తేనె చక్కర పండ్ల రసాలు పసుపు కుంకుమ చందనాదులతో నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీ ధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్య మానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

## శీత్లా పండగలో సందడి చేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

పాలకవీడు, జులై 12 విజన్ ఆంధ్ర:



సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా , పాడి పంటలతో తుల తూగాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్సీ, ఆదివాసి కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర చైర్మన్ శంకర్ నాయక్ ఆకాంక్షించారు. ఆదివారం పాలకవీడు మండలం కల్మెటతండా గ్రామంలో గిరిజనులకే ప్రత్యేకమైన శీత్లా పండగ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి గిరిజను లతో కలిసి సందడి చేసిన సందర్భంగా మాట్లాడారు.తెలంగాణ లోని బంజారా (లంబాడా) గిరిజనులు ఏటా జూలై నెలలో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రకృతిని,శీత్లా భవాని (శీతలా మాత)ను ఆరాధించే పండుగే శీత్లా పండుగ అని పాడిపంటలు, పశువులు, కుటుంబాలు అంటువ్యాధులు మరియు వేసవి తాపం నుండి చల్లగా ఉండాలని కోరుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. పండగ సందర్భంగా గిరిజన మహిళలు గుగ్గిళ్ళను వండుకొని శీత్లా మాతకు నైవేద్యం సమర్పించారు. గిరిజన మహిళలు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోత్ మోతిలాల్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, గ్రామ సర్పంచ్ భూక్యాచరణ్ లతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని గిరిజన సాంప్రదాయం ప్రకారం నృత్యాలు చేసి అలరించారు. కార్యక్రమంలో జాన్ పహాడ్ సర్పంచ్ కవిత కిరణ్ నాయక్, నాయకులు నాగరాజు రాము శోభన్ సైదా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్ సర్వేలో బిఆర్ఎస్ నాయకులు

నార్కట్ పల్లి, జులై 12(విజన్ ఆంధ్ర ):



సర్ సర్వేలో బిఆర్ఎస్ నాయకులు చురుగ్గా భాగస్వాములవుతున్నారు. ఆదివారం మండల కేంద్రంలో బిఎల్ఓలతో కలిసి ఇంటింటికి వెళ్లి సర్వే గణన పత్రాలను పూర్తి చేయించారు. బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్ సర్ గణన పత్రాలు పూర్తి చేయడంలో ఓటర్లకు సహకరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

## ఏకలవ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

నాంపల్లి, జులై,12(విజన్ ఆంధ్ర):



సంకల్పం, పట్టుదల, గురుభక్తితో చరిత్రలో ఏకలవ్యుడు చిరస్థాయిగా నిలిచిపోయాడని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గానుగుపల్లిలో ఏకలవ్య విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లక్ష్యం ఉంటే మార్గం దొరుకుతుందని, అవకాశాలు లేకపోయినా ప్రయత్నం ఆగకూడదని ఏకలవ్యుని జీవితం చెబుతుందన్నారు. మున ుగోడు లో గతంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రైతులకు యూరియా అందించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గుమ్మడపు నరసింహారావు, ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలుగు శంకర్, నాంపల్లి, తుంగపాడు, రేఖ్యతండ సర్పంచ్ లు నక్క చంద్రశేఖర్, కడారి శ్రీశైలం యాదవ్, నడింపల్లి యాదయ్య, బి ఆర్ ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు ఇట్టెం వెంకట్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సపావత్ సర్దార్ నాయక్, గానుగుపల్లి మాజీ సర్పంచ్ కారింగు అహల్య నర్సింహా, గ్రామ ఎరుకల సంఘం అధ్యక్షులు రుద్రాక్షల యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఏపూరి లింగయ్య, కుంభం చరణ్ కుమార్ రెడ్డి, మానుపాటి యాదయ్య, కోనేటి మల్లేష్ పాల్గొన్నారు.

## నూతన శ్రీ కట్ట మైసమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవం..

బీబీనగర్, జులై 12 (విజన్ ఆంధ్ర)



బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామ కావచెరువు వద్ద శ్రీ కట్ట మైసమ్మ నూతన దేవాలయ నిర్మాణం సందర్భంగా గ్రామ పురోహితులు గౌరుభట్ల విజయకుమార్ శర్మ ఆధ్వర్యంలో హోమం నిర్వహించి,నూతన విగ్రహ ప్రతిష్ట,బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీబీనగర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ,మాజీ సర్పంచ్ సంకూరి మీరాబాయి నాగరాజు,గ్రామ పెద్దలు సంకూరి ఆంజనేయులు,సంకూరి బాలయ్య,కొరిమిళ్ళ పెద్ద గోపాల్ రెడ్డి, వీరారెడ్డి,చేగురి నర్సింహ,ఆముదాల చంద్రయ్య గౌడ్,ఉప్పల నరహరి, ఉప్పల బ్రహ్మాచారి,కొరిమిళ్ళ మాధవరెడ్డి,వార్డు సభ్యులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,వంగూరి పెద్ద మహేందర్,కొరిమిళ్ళ చిన్న కృష్ణారెడ్డి,గడ్డం నర్సింగ్ రావు,పసుపుల నర్సింగ్ రావు,నాయకులు కొలిచేలిమే యాదయ్య,దయాకర్,మల్లేష్,బాలరాజు,చేగురి మురళి,సంకూరి సంతోష్ ,పొగాకు పరమేష్,ఆముదాల సంతోష్,దేవరకొండ నవీన్, కొలిచెలిమే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన వస్త్రాలంకరణ వేడుక

పెన్ పహాడ్ , జూలై 12( విజన్ ఆంధ్ర ):



సూర్యాపేట పట్టణంలోని మన్నెం సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం సంప్రదాయబద్ధంగా జరిగిన వేడుక అందరినీ ఆకట్టుకుంది. మండలంలోని గాజుల మల్కాపురం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నాతాల వెంకట్ రెడ్డి కుమార్తె, కుమారుల నూతన వస్త్రాలంకరణ మహోత్స వం కన్నులపండువగా సాగింది.ఈ మంగళకరమైన కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మణ్, పెన్ పహాడ్ మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నూతన వస్త్రాలు ధరించిన చిన్నారులకు వారు ఆశీస్సులు అందజేసి, కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. హాజరైన వారిలో చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మాజీ జెడ్పీటిసి చింతమల్ల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ నాయుడు ఉన్నారు. అలాగే దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి, జావేద్ బేగ్, జిల్లా నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, వెన్న మధుకర్ రెడ్డి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జెల సైదిరెడ్డి, నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

మునుగోడు జూలై 12(విజన్ ఆంధ్ర)



మునుగోడు మండల పరిధిలోని కచలాపురం గ్రామానికి చెందిన పండగ విజయ అశోక్ కు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజురైనా ఇందిరామ్మా ఇల్లు కంప్లీట్ కావడంతో ఆదివారం రోజున గృహప్రవేశ ప్రారంభోత్సవం చేశారు, కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ ఏర్పుల మోహన్ బాబు,గ్రామశాఖ అధ్యక్షులు కొండకింది రామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, ఆరవ వార్డుమెంబెర్ జెట్టి గణేష్ ముదిరాజ్,బోయపల్లి నర్సింహా,కాంగ్రెస్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం



**పెన్‌పహాడ్, జులై 12 (విజన్ ఆంధ్ర):**మండలంలోని చీదెళ్ల గ్రామానికి చెందిన సొంటి కృష్ణ ఇటీవల ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ మృతుడి నివాసానికి చేరుకుని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తూ సర్పంచ్ రూ. 5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కృష్ణ ఆకస్మిక మరణం గ్రామానికి తీరని లోటని, బాధిత కుటుంబానికి భవిష్యత్తులో కూడా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్ శాసం రామకృష్ణ, గొట్టిపర్తి మధు (ఆర్.ఎమ్.పి) తదితరులు పాల్గొన్నారు.

## జాడ లేని వానలు..ఎండుతున్న పంటలు..

మఠంపల్లి, జులై 12(విజన్ ఆంధ్ర)



మృగశిర, ఆరుద్ర దాటినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో మఠంపల్లి మండల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తొలి వర్షాలకు సాగు పనులు ప్రారంభించిన రైతులు ప్రస్తుతం వర్షాల జాడ లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మఠంపల్లి, పెదవీడు అగ్రి క్లస్టర్ పరిధిలోని పలు గ్రామాల్లో మూడు వేలకు పైగా ఎకరాల్లో వేసిన పత్తి పంటలు తగిన తేమ లేక వాడిపోతుండటంతో అలాగే కొన్ని చోట్ల పత్తి గింజలు మొలకెత్తిన తర్వాత వర్షాలు లేక ఎండిపోయాయి. దీంతో వర్ష కాలం సాగు పై తీవ్ర సందిగ్ధ నెలకొంది. మరో వైపు వరి పంట సాగు చేసే రైతులు నార్లు పోసుకొని, దుక్కులు దున్ని వర్షం కోసం ఎదురు చూస్తున్న కానీ అదును దాటి నార్లు ముదిరిపోవడంతో ఉసూరుమంటున్నారు. సీజన్ లో కళ కళలాడాల్సిన చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నిండక వెలవెలబోతుండటంతో భూగర్భ జలాలు కూడా అడుగంటుతున్నాయి. మరి కొన్ని చోట్ల మొలకెత్తిన పంటను కాపాడుకునేందుకు సాగు నీటి వనరులున్న రైతులు బోర్లు, డ్రిప్, స్ప్రింకర్లతో నానా పాట్లు పడుతుండగా వర్షధారంగా మెట్ట పంటలు వేసే వారు తీవ్ర ఇక్కట్లు ఎదురుకుంటున్నారు. ఇప్పటికే సాగు కోసం భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు, మున్ముందు వర్షాలు కురవకపోతే మరింత నష్టపోయే ప్రమాదముంది. వాతావరణంలో మేఘాలు కనిపిస్తున్నప్పటికీ వర్షం మాత్రం కురవకపోవడంతో ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో పశువులకు తాగునీరు, మేత కొరత కూడా ఏర్పడుతోంది.ఇప్పటికైనా విస్తారంగా వర్షాలు కురిసి పంటలు గట్టెక్కాలని రైతులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

## ఓట్ల తొలగింపు పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

నూతనకల్, జూలై 12 (విజన్ ఆంధ్ర)



ఓట్ల తొలగింపు పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఓట్ల తొలగింపు కుట్ర చేస్తుందని పేర్కొన్నారు.ఓటర్ల జాబితా నుంచి లక్షల మంది ఓట్లను తొలగించే కుట్రను అడ్డుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రత్యేక ఓటరు నమోదు పేరుతో ఇప్పటికే బీహార్, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో లక్షలాదిమంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నారాయణ, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, రాములయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట, జూలై 12(విజన్ఆంధ్ర)




సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరగనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను చారిత్రాత్మకంగా నిర్వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో గుండ్లపల్లిలో నిర్వహించిన ఆహ్వాన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నర్సింహా మాట్లాడుతూ యువత ఉపాధి, నిరుద్యోగం, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఉద్యమాలకు ఈ మహాసభలు దిశానిర్దేశం చేస్తా యని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. యువతలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు మహాసభలు వేదిక కావాలని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర 3వ మహాసభల ఆహ్వాన సంఘాన్ని ప్రకటించారు. చీఫ్ ప్యాట్రన్‌గా పల్లా వెంకట్ రెడ్డి, అధ్యక్షుడిగా యానాల దామోదర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పేరబోయిన మహేందర్,కోశాధికారిగా కళ్లెం కృష్ణ ఎన్నికయ్యారు.

## వాసవి క్లబ్ వీ102ఎ నూతన కమిటీ ఎన్నిక

**మునుగోడు, జులై 12(విజన్ ఆంధ్ర):**



మునుగోడు మండల కేంద్రంలోని ఏంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో వాసవి క్లబ్ సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీ ఎన్నుకొన్నారు,అధ్యక్షులుగా పల్లెర్ల శ్రీకాంత్ నియమితులయ్యారు.ఉపాధ్యక్షులుగా, గజ్జల నాగేష్, ప్రధాన కార్యదర్శిగా పామునిగుండ్ల నవీన్ కుమార్,,కోశాధికారిగా నీలా వెంకన్న,గౌరవ అధ్యక్షులుగా యడవల్లి సురేష్ కుమార్, గార్లపాటి శ్రీను ఎన్నికయ్యారు,నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్లబ్ నియమాలకు కట్టుబడి ఉంటామని తెలిపారు, కార్యక్రమంలో.గవర్నర్ డాక్టర్ అల్లాడి పరమేశ్వర్, ముక్య అతిధి మార్యాల చంద్రమౌళి గుప్తా,క్యాబినెట్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ క్యాబినెట్ సెక్రటరీ విజయలక్ష్మి,రాష్ట్ర కోశాధికారి నర్సింహా రీజినల్ ఛైర్పర్సన్ బాలమణి, గజ్జల కిషన్,తడకమళ్ళ బిక్షం, చిన్న స్వామి ఈశ్వర్ మేడం శ్రీను యాదయ్య యాదగిరి వీరా శంకర్ నర్సింహా,సుభాష్, శ్రవణ్, కిరణ్, స్వాతి విజయలక్ష్మి సత్యవతి, విశాల ఉమా,వాసవి,మాధవి, సరస్వతి, నీరజ, ప్రశాంతి, వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలి

### రామన్నపేట నుండి పల్లెపహాడ్ కక్కిరేణికి నూతన రోడ్లు నిర్మించాలి

### మంత్రి కోమటిరెడ్డికి సిపిఎం వినతి

### స్పందించి హామీ ఇచ్చిన మంత్రికి ధన్యవాదాలు సిపిఎం హర్షం

**రామన్నపేట జులై 12(విజన్ ఆంధ్ర )**



రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి నూతన భవనం నిర్మించాలని, రామన్నపేట నుండి పల్లెపహాడ్, మరియు కక్కిరేణి రోడ్లును నిర్మించాలని సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో రామన్నపేట లో రోడ్డు శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ సమస్యలపై స్పందించి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో స్పందించి ఆరు నెలల్లో ప్రభుత్వ ఆసుపత్రిని శంకుస్థాపన చేసి నిర్మిస్తామని, రోడ్ల సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమని వారికి సిపిఎం మండల కమిటి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియరు. ప్రజల తీవ్రమైన సమస్యగా గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహాచారి, కందుల హనుమంతు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ఆముద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మునుగోడు జూలై 12(విజన్ ఆంధ్ర)**

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సోమవారం రోజున11 కేవీ కొంపల్లి 11 కేవీ వెల్మకన్నె ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత పనుల కారణంగా ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు కల్వకుంట్ల, చోల్లెడు, కొంపల్లి, చల్మెడ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ నరేందర్ రెడ్డి తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన యాదాద్రి

**యాదగిరిగుట్ట,జూలై 12(విజన్ఆంధ్ర)**



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సెలవు రోజు కావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక దర్శనానికి సుమారు రెండు గంటలు, సర్వదర్శనానికి మూడు గంటల సమయం పట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు, తాగునీరు, ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచి దర్శనాలు సజావుగా నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో నీడ లేకపోవడంతో ఎండ తీవ్రతకు భక్తులు ఇబ్బందులు పడ్డారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతాభివందనములు

**రామన్నపేట జులై 12(విజన్ ఆంధ్ర ).**



రామన్నపేట నియోజకవర్గాన్ని పునర్విభజనలో ఏర్పాటు చేయుటకు, రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వందపడకలుగా చేయుటకుతన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేసిన, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే వేములవీరేశం లకు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బస్ రాములు, అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర. రమేష్ గౌడ్, కార్యదర్శి గద్దం యాదగిరి, ఎండి ఫజల్, పెండం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎర్పాటుకు కృషి చేస్తా: మంత్రి కోమటిరెడ్డి

**రామన్నపేట, జులై 12(విజన్ ఆంధ్ర )**



రాబోయే రాష్ట్రంలో డిలిమిటేషన్ లోతిరిగి రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎర్పాటుకు కృషి చేస్తానని, రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమా టోగ్రఫీశాఖమంత్రి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారంగత కోని సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న భువనగిరి--చిట్యాల నాలుగు లేన్ల రహదారి రూ. 339.59 కోట్ల వ్యయంతో విధానంలో భువనగిరి నుండి చిట్యాల వరకు రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించే నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు ఒ భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు, రామన్నపేటలో 100 పడకల ఆసుపత్రి ఎర్పాటుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. చిట్యాల భువనగిరి, నాలుగు లైన్ల రోడ్డు తో రామన్నపేట అన్ని విధులుగా అభివృద్ధి చెందుతుందాని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోనే మండలాన్ని మొదటి స్థానంలో ఉంచుతా: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి.

### కోటి నలబై మూడు లక్షల తో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన

**తిరుమలగిరి సాగర్, జులై 12 (విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలో ఆదివారం స్థానిక శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్ తో కలిసి (పి హెచ్ సి ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం పేరుకే నూతన మండల కేంద్రం గా ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచిన ప్రభుత్వ కార్యయాల వసతులకు నోచుకోలేదు అనే విషయాన్ని గ్రహించి పెద్దలు మాజీ మంత్రి జానారెడ్డి సహాయం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరువతో ప్రత్యేక జీవో తీసకొచ్చి మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో నాలుగు ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉండేలా ప్రత్యేక ఇంటిగ్రేటర్ భావనలు మంజూరికి శ్రీకారం చుట్టాము అన్నారు. అన్ని మండలలతో పోటీ పడి తిరుమలగిరి మండలం ని నియోజకవర్గం లో మొదటి స్థానం లో ఉండేలా కృషి చేస్తాను అన్నారు పైలట్ ప్రాజెక్ట్ ఇందిరమ్మ ఇండ్లలో కూడా మండలన్ని ముందు స్థానం లో ఉంచుతాము అన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ని తానికి చేసి సర్ ప్రక్రియ గురించి ఎంత శాతం అనేదాన్ని పై తహసీల్దార్ అనీల్ ని అడిగి వివరంగా తెలుసుకొని పలు సూచనలు తెలిపారు వీరితో పాటు మాజీ జడ్పీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి డి ఏం హెచ్ ఓ డాక్టర్ రాహుల్ కార్థోడ్ డిప్యూటీ డి ఏం హెచ్ ఓ డాక్టర్ దీప హాలియా పీవీస్ డాక్టర్ రామకృష్ణ హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ మార్కెట్ వైస్ చైర్మన్ కంసాని చంద్రశేఖర్ యాదవ్ జిల్లా నాయకులు గద్దం సాగర్ రెడ్డి శాగం రాఘవ రెడ్డి హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి నందికొండ కౌన్సిలర్ ప్రసాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లాలు నాయక్ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి జంగాల సాలమ్మ రవీందర్ వట్టాల శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో గొర్రెల కాపరి మృతి

**గట్టుప్పల్, జులై 12 (విజన్ ఆంధ్ర)**



గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో పాముకాటుతో ఓ గొర్రెల కాపరి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొమ్ము సత్తయ్య (70) రోజువారీ మాదిరిగానే గొర్రెలను మేపేం దుకు పొలాలకు వెళ్లాడు. ఈ సమయంలో గుర్తుతెలియని పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సత్తయ్య మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## మునగాల నూతన ఏస్.ఐగా బాధ్యతలు చేపట్టిన సంజీవరెడ్డి

**మునగాల, జులై12 (విజన్ ఆంధ్ర):**



మునగాల మండల నూతన సబ్ఇన్స్పెక్టర్ గా ఏం. సంజీవ రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన నల్గొండ జిల్లా గట్టుప్పల్ నుండి మునగాల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భం గా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలం లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.